AVIO
Smart Market Stack

Date: 05th September, 2026

To, BSE Limited, Listing Department, P.J. Towers, Dalal Street, Mumbai – 400 001 Scrip Code: 532694	To, National Stock exchange of India Limited, Exchange Plaza, C-1, Block G, Bandra Kurla Complex, Bandra (E) Mumbai – 400 051 Symbol: ASMS

Dear Sir/Madam,

Subject: Intimation-Newspaper Publication of Notice of 34th Annual General Meeting of the Company for the financial year 2025-26.

Pursuant to the Regulation 30 and other applicable provisions of the SEBI (Listing Obligations & Disclosure Requirements) Regulations, 2015, please find enclosed the copy of newspaper advertisement published in newspapers viz. The Visionary News (in English) and Jaathia Vaartha Prapancham (in Telugu) on 05th September, 2026 regarding Notice of 34th Annual General Meeting of the Company sent to the members

Thanking You,

Yours Faithfully,
For Avio Smart Market Stack Limited
(formerly known as Bartronics India Limited)

DIKSHA OMER
Digitally signed by DIKSHA OMER
Date: 2026.09.05 12:08:32 +05'30'

Diksha Omer
Company Secretary

Issuing 'patriotism certificates' to Owaisi brothers insults nation: Ramchander Rao

Hyderabad, Sep 4 (UNI)

Telangana BJP President N Ramchander Rao on Friday strongly criticised Chief Minister A Revanth Reddy for praising AIMIM leaders Asaduddin Owaisi and Akbaruddin Owaisi as patriots, alleging that the remarks were aimed at vote-bank and appeasement politics. In a statement, Ramchander Rao said it was inappropriate to equate the Owaisi brothers with Prime Minister Narendra Modi and union Home Minister Amit Shah, whom he described as true patriots. He questioned the basis on which the Chief Minister and Congress leader Rahul Gandhi were certifying the Owaisi brothers as patriots and demanded that they explain their definition of patriotism to the people. He said patriotism included respect for the national flag, national anthem and national song, and alleged that Majlis MLAs had not stood up during the singing of Vande Mataram in the Telangana Assembly.

The BJP leader challenged the Congress to demonstrate its commitment to patriotism by singing the full Vande Mataram in the Assembly. He alleged that Revanth Reddy's remarks amounted to an attempt to appease the Majlis party for political gains and said the people of Telangana would strongly condemn such statements. Ramchander Rao said that issuing "patriotism certificates" to the Owaisi brothers was an insult to the citizens of the country and demanded that the Congress leadership clarify the reasons behind its praise of the AIMIM leaders.

CM Revanth Reddy to tour Kodangal constituency for two days

Hyderabad, Sep 4 (UNI)

Telangana Chief Minister A Revanth Reddy will undertake a two-day tour of the Kodangal Assembly constituency from Friday, inspecting various ongoing development and educational infrastructure projects. As part of the tour, the Chief Minister will inspect the Government Degree College and the under-construction Social Welfare Residential School at Maddur at 1400 hours. At 1520 hours, he will visit the under-construction BC Welfare Residential School at Gokafasalwad in Daultabad mandal, official sources said. At 1600 hours, the CM will inspect the construction works of the Government Junior College in Daultabad town, followed by an inspection of the works at the Hakeempet Education Hub at 1630 hours. Later, Revanth Reddy will hold a review meeting at the Education Hub on various constituency development works. Following the meeting, he will travel by road to his residence in Kodangal, where he will stay overnight as part of his two-day tour, the sources added.

Don't abolish intermediate education, strengthen it: Kavitha

Hyderabad, Sep 4 (UNI)

Telangana Rakshana Sena president Kalvakuntla Kavitha on Friday strongly opposed the government's proposal to abolish Intermediate education, stating that the system had played a crucial role in producing engineers and intellectuals from Telangana and Andhra Pradesh. Speaking at the 'Save Inter Education - Jung Siren' meeting organised by the Intermediate Education JAC at Nampally, Kavitha said Intermediate education was not a problem that needed to be eliminated but a system that should be strengthened further. She warned that abolishing it could disproportionately affect girl students and lead to increased dropout rates. Kavitha criticised Chief Minister A Revanth Reddy's reported remarks on promoting blue-collar jobs over engineering and other professional courses. She said governments should create entrepreneurs and employment opportunities rather than encourage youngsters to seek manual jobs abroad. She also questioned the functioning of the Chief Minister's Education Commission, alleging that it took three years to submit its recommendations, and criticised proposals such as raising the Intermediate pass percentage to 45 per cent and scrapping first-year examinations. She demanded clarity on the proposed "KK Commission" and asked when its report would be submitted and implemented. Kavitha said the State had the financial capacity to provide free education and healthcare, arguing that a significant portion of the State's revenue could be allocated to these sectors if there was political will. She demanded that the government give a firm assurance in the ongoing Assembly session that Intermediate education would not be abolished. "We will continue our struggle until the government withdraws the decision," she said, warning that parents of students would oppose any move that creates difficulties for their children's education.

Telangana 's Singareni sets daily coal production, transportation target at 1.90 Lakh Tonnes

Hyderabad, Sept 4 (UNI)

Singareni Collieries Company Limited (SCCL) Chairman and Managing Director Buddhaprakash Jyoti on Friday directed General Managers of all areas to ensure daily coal production and transportation of 1.90 lakh tonnes to meet the growing demand for electricity and ensure adequate supplies to thermal power stations. Addressing at special review meeting on coal production with SCCL Directors and General Managers of all areas here, Jyoti said electricity consumption had increased significantly across the country and the Prime Minister's Office, Ministry of Coal and State Energy Department were closely reviewing coal supplies to thermal power stations. As government coal companies had a responsibility to ensure the country's energy security, all-out efforts should be made to enhance production and transportation, he said. The CMD reviewed area-wise targets and progress achieved so far and directed General Managers to prepare appropriate plans to meet their allotted targets. He said SCCL had transported 253 lakh tonnes of coal up to August 31, completing five months of the current financial year.

SR Educational Institutions Celebrates Krishnashtami with Traditional Festivities

Hyderabad:

SR Educational Institutions celebrated Krishnashtami with great devotion and enthusiasm at its school premises in Attapur and Dattatreya Colony. The celebrations reflected the spirit and cultural significance of the festival, with students dressed in colourful traditional attire as Lord Krishna and Radha. The school premises were filled with festive spirit as the young students participated enthusiastically in various celebrations. Director Ms. Swetha, along with teachers and staff, took part in the festivities and encouraged the students to celebrate Indian traditions and cultural values. The programme provided students with an opportunity to learn about the significance of Krishnashtami while enjoying the celebrations in a joyful and traditional atmosphere.

"Only VH is Senior to Me : Chinna Reddy

WANAPARTHY / HYDERABAD:

Following his unceremonious removal from the post of Vice Chairman of the Telangana State Planning Board, veteran Congress leader and former minister Dr. Gillella Chinna Reddy voiced deep anguish over the party leadership's abrupt disciplinary action, stating that after V. Hanumantha Rao (VH), he is the seniormost leader in the Telangana Congress, yet decades of his loyal service were erased with a single stroke. Speaking to media persons while attending to agricultural chores in his native village of Jayanna Tirumalapur in Wanaparthy district, Chinna Reddy addressed the disciplinary crackdown initiated by the Congress leadership. Reflecting on his lifelong association with the party, he pointed out that he has remained a steadfast Congress foot soldier since the era of Indira Gandhi and played a pivotal role in the second phase of the Telangana statehood movement, including mobilizing 42 MLAs in Wanaparthy and undertaking hunger strikes.

శ్రీ స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకున్న సీఐ దంపతులు

-సద్దలోనిపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు

జోగులాంబ గద్వాల జిల్లా, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 4 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శీను దంపతులు స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న సీఐ దంపతులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పాండు స్వామి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ టంగుటూరి శీను మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో సద్దలోనిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, యు. గోపాల్, ఆలయ మాజీ చైర్మన్ లవన్న, గ్రామ ఉప సర్పంచ్ పోతుల నరసింహులు కొండ శ్రీహరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

హైదరాబాద్, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 4 : ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో అత్తాపూర్, దత్తాత్రేయ కాలనీలోని పాఠశాల ప్రాంగణాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్నారుల కృష్ణుడు, రాధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన చిన్నారులు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల డైరెక్టర్ శ్రీమతి శ్వేతతో పాటు ఉపాధ్యాయులు కూడా వేడుకల్లో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను చిన్నారులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక, ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది.

జిల్లాలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పాల్గొని ప్రత్యేక పూజలు చేసే ఎమ్మెల్యే శంకర్ నాయకులు

ఆదిలాబాద్, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 4 : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి వేడుకలను తెలిపించి స్వామివారిని దర్శించుకున్నారు. అటు ఎంతో వైభోపేతంగా ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరై శ్రీకృష్ణ జన్మాష్టమీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ లో ఇస్కాన్ ఆలయంలో భక్తుల సందర్శనార్థం భక్తులు అందరికి ఉల్లాస భరితమైన వాతావరణంలో ఈ ఒక్క మందిర ప్రాంగణమంతా అలంకరణతో, ఇక్కడ ఆ స్వామివారిని దర్శనం చేసుకున్నప్పుడు కలిగేటటువంటి అనుభూతి మామూలు అనుభూతి కాదు అని భక్తులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ ప్రజలంతా చాలా అదృష్టవంతులనీ, ఆ గోవర్ధనుడు ప్రత్యేకంగా ఆదిలాబాద్ ప్రజల కోసం ప్రత్యేకంగా ఈ ధార్మిక కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమైన విషయం అని ఎమ్మెల్యే కోయిల శంకర్ అన్నారు. ఆదిలాబాద్ ప్రజలకు ఎక్కడ ఏ కష్టాలు లేకుండా పాడిపంటలతో వర్షాలు, అదేవిధంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆదిలాబాద్ ప్రజలందరికీ జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఆదిలాబాద్ ప్రజల కోసం చేస్తున్నటువంటి ఈ గొప్ప కార్యక్రమాలు అన్నిటిని ఎక్కడ ఉన్న మనమంతా కూడా కలిసి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేపు ఆదిలాబాద్‌లో గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ ధార్మిక కార్యక్రమాల కోసం ఎప్పుడూ ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్ రెడ్డి, సుభాష్, రమేష్, ఆశన్న యాదవ్, మనోజ్ పవర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్ మందిరంలో ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు

పాల్గొన్న మార్కెట్, మున్సిపల్ చైర్మన్‌లు

ఆదిలాబాద్, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 4 : శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇస్కాన్ మందిరంలో ఘనంగా శ్రీ కృష్ణా నిర్వహించిన జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఈ కార్యక్రమాలకు ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ తో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై స్వామివారి పూజాది కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డిని ఇస్కాన్ సభ్యులు సాదర స్వాగతం పలికి సన్మానించారు. స్వామి ప్రాణవానంద ప్రభుజీ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని కృష్ణుడి ఊయలను లాగి, ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం జరిగిన గో పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇస్కాన్ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి తెలుగు అక్షరమాలతో చేనేత పట్టు చీర సమర్పించిన సిరిసిల్ల వాస్తవులు నల్ల పురంధాములు

నిర్మల్ జిల్లా, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 4 : ఫోటోగ్రాఫర్ సెప్టెంబర్ 4 దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి కొరకు సిరిసిల్ల వాస్తవ్యులైన నల్ల పురంధాములు కుమారుడైన నల్ల జగదీశ్ తన చేనేత మగ్గంతో తెలుగు అక్షర మాలతో పట్టుచీరపై నేసి ఆరు మీటర్ల 30 సెంటీమీటర్ల వస్త్రం 15 రోజుల పాటు కష్టపడి అమ్మవారికి సమర్పించారు పద్మశాలి కుటుంబంలో పుట్టి తాను జ్ఞాన సరస్వతి ఒక చీర నేయాలన్న తపనతో ప్రతిరోజు ఉదయాన్నే ఉపవాస దీక్షతో ప్రతిష్టం సుస్నితమైన పట్టు చీరను తెలుగు అక్షరమాలతో తయారుచేసి పుట్టి నైపుణ్యాన్ని తెలంగాణ తెలంగాణ వ్యాప్తంగా కాకుండా దేశ విదేశాల్లో ఖ్యాతిని పెంపొందించాలని తన అభిలాష అలాగే చేనేత పరిశ్రమ మిల్లులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆయన ఆవేదన మన వృత్తిపరమైన కల ఎన్నటికి చెదిరిపోదని ప్రజలు రోజురోజుకు చేనేత వస్త్రాలను ధరిస్తున్నారని మనకంటూ ఒక గుర్తింపు ఉందని అక్షరమాలతో తయారుచేసిన జగదీష్ గుర్తింపు తెచ్చుకున్నారు ఆలయ అధికారులు చేనేత అక్షరమాలతో తయారుచేసిన పట్టుచీరను భాజా భజంతులతో వేద పండితులు వేదమంత్రాలతో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి పట్టుచీరను సమర్పించారు ఆలయ అంజనీదేవి తో పాటు అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలి నిత్య అన్నదాన అధ్యక్షులు సుధాకర్ కార్య నిర్వాహక అధ్యక్షురాలు రాజేశ్వరి తోపాటు స్థానిక సర్పంచ్ వెంకటేష్ గౌడ్ కొక్కుల గంగాధర్ తో పాటు అధికారులు నాయకులు పాల్గొన్నారు

రేవూరి ప్రకాష్ రెడ్డి.. నీ ఊరేది? ఎక్కడి నుంచి వచ్చావు?”

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిప్పులు

పరకాల, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 4 : కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం ‘వంటావార్పు’ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. స్థానిక మహిళలతో కలిసి ఆయన నడిరోడ్డుపై కూర్చొని వంటావార్పులో పాల్గొని, వారితో పాటే భోజనం చేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డివన్నీ దొంగ హామీలని, దొంగ మాటలని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ గాలి మాటలని, అధికారంలోకి వచ్చాక ప్రజలను దారుణంగా వంచించారని విమర్శించారు. అదేవిధంగా పరకాల ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని ఉద్దేశించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “రేవూరి ప్రకాష్ రెడ్డి.. నీ ఊరేది? నువ్వు ఎక్కడి నుంచి వచ్చావు?” అని ప్రశ్నించారు. “నీ వయసుకు గౌరవం ఇచ్చి ఊరుకుంటున్నాం. నిన్ను పరకాలలో చిన్న పిల్లలు కూడా తిడుతున్నారు” అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో అందిన సంక్షేమ పథకాలను నిలిపివేస్తే, ప్రజాగ్రహం ముందు నువ్వు స్విచ్ ఆఫ్ అయిపోతావంటూ రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.

కుల మతాలకు అతీతంగా ప్రశాంతత నిచ్చే పవిత్ర స్థలం బిజ్వార్ దర్గా : జింకండి పీఠాధిపతి శ్రీ సదానంద అవధూత

ఊట్కూర్, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 4 : నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన ఉన్న ప్రముఖ మశుభాని దర్గాను కర్ణాటక రాష్ట్రంలోని జింకండి సిద్ధార్థ పీఠాధిపతి శ్రీ సదానంద అవధూత కృష్ణ సందప్ప మహారాజ్ శుక్రవారం సందర్శించారు. దర్గాకు విచ్చేసిన స్వామీజీకి దర్గా నిర్వాహకులు శ్రీ సదానంద అవధూత శిష్యుడు ఉపసప్ప మరియు స్థానిక భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ ద్వారా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సదానంద అవధూత కృష్ణ సందప్ప మహారాజు మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందేందుకు బిజ్వార్ మషుబాని దర్గా ఎంతో విశిష్టమైందని కొనియాడారు. మనుషుల మధ్య సోదర భావం, మతసామరస్యం పొందించడమే ఆధ్యాత్మిక యొక్క ముఖ్య ఉద్దేశమని, దర్గా అటువంటి పవిత్ర వాతావరణానికి ప్రతిరూపంగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రముఖులు, స్వామీజీ శిషు బృందం మరియు దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు : కృష్ణం వందే జగద్గురుమ్

జనగామ ప్రతినిధి సెప్టెంబర్ 04(ప్రజాదర్బార్) త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి -- ఇందూ జ్ఞాన వేదిక, జనగామ కమిటీ ఆధ్వర్యంలో , బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆలేరు రోడ్డు, గాంధీ విగ్రహం ఎదురుగా, హనుమాన్ టెంపుల్ గల్లీలోని శ్రీ త్రైత అమృత డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ ప్రతిమను కొలువుదీర్చి, ఏడు రోజుల పాటు నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు అయిన శుక్రవారం శ్రీకృష్ణ స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బచ్చన్నపేట పురవీధుల్లో ఈ ఊరేగింపు కొనసాగనుంది. భక్తుల కోలాటాలు, సన్నాయి వాయిద్యాలు, భగవద్గీత శ్లోక నినాదాలు, జయజయ ధ్వానాల మధ్య శ్రీకృష్ణ స్వామివారి ఊరేగింపు వేదిక ప్రాంగణం వరకు కొనసాగుతుందని కమిటీ సభ్యులు ఉపేందర్ తెలిపారు. దేవుడు మానవ రూపంలో అవతరించి, మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతునిగా భావిస్తామని, అలాంటి భగవంతుడైన శ్రీకృష్ణుడిని దైవంగా ప్రతి ఒక్కరూ గుర్తించి, ఆయన సందేశాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి న ఖ్యలు తెలిపారు.